# 0202

Total No. of Questions - **16**
Total No. of Printed Pages - **5**

**Regd. No.** | | | | | | | | | | |

## Part - II

# TELUGU, Paper - II

### (Second Language)

### MODEL QUESTION PAPER (FOR IPE 2020-21 ONLY)

***Time :* 3 Hours** **Max. Marks : 100**

**సూచన : 1. ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.**

**2. ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.**

**I.** క్రింది పద్యాలలో **ఒక పద్యానికి** ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి. (1 × 8 = 8)

1. దక్కెను రాజ్యమంచు నకటా! యిటు దమ్ముని భాగ మీక నీ
వెక్కటి మ్రింగఁ జూచె: దది యె ట్లఱుగున్? విను, మీను లోలతన్
గ్రక్కున నామిషంబు చవి గాలము మ్రింగిన చాడ్పు సూవె యి;
ట్లుక్కివుఁడైన నీ కొడుకు నుల్లము నున్నటు లాడఁగూడునే?'

2. ఫలములచేతఁ గొన్నిటిని; బల్లవసంతతిచేతఁ గొన్నిటిన్
సలలిత సౌఖ్యదాయియగు ఛాయనుగొన్నిటి; వేవిధాల నీ
యిలను ననేకజీవుల కహీనసుఖంబిడు వృక్ష రాజముల్
బలువడి బీకివైచితె? తుపాన! వినాశము చేసివైచితే?

3. ధరణీపాలునకున్ ధనాధిపతికిన్ దారిద్ర్య సంతాపికిన్
సరసోల్లాసికి సత్యవాదికిని సత్సంతాన సంశోభికిన్
వరుస గన్పడు నీ మహత్త్వము భళీ వర్ణింపగా శక్తులె
వ్వరు నీ కెద్ది సమానమౌను ధరణీభాగంబున శాంతిరో

**II.** క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1 × 6 = 6)

1. గోలకొండ కవుల ప్రతిభను వివరించండి.

2. రవ్వల పతాక కవితా సారాంశాన్ని తెలపండి.

3. 'ఆరుద్ర పురుగు' కవితా సారాంశాన్ని రాయండి.

Turn Over

**III.** క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1 × 6 = 6)

1. సంస్కృతి అనగానేమో విపులంగా రాయండి.
2. అరిగె రామస్వామి జీవిత విశేషాలను తెలుపండి.
3. "తెలంగాణ భాష అర్థవంతమైన భాష" చర్చించండి.

**IV.** క్రింది వానిలో **రెండు ప్రశ్నలకు** 15 పంక్తులలో సమాధానం రాయండి. (2 × 4 = 8)

1. 'దుష్ట పంచాయతి' నాటక ఇతివృత్తాన్ని వివరించండి.
2. అగ్గిరావు పాత్రను పరిచయం చేయండి.
3. చంద్రం పాత్రను వివరించండి.
4. వ్యవసాయం ప్రాధాన్యతను గురించి కవి అభిప్రాయాన్ని తెల్పండి.
5. రామయ్య వ్యక్తిత్వాన్ని వివరించండి.

**V.** క్రింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2 × 3 = 6)

1. ధర్మసుతుచందమును విదితంబు నీకు.
2. వానికింతయేల వగవదధిప.
3. తల్లిపాముల నేల ధరియింపనిచ్చు.
4. ఇంటిలో చీకటి యుండకున్నె
5. ధరణీ భాగంబున శాంతిరో

**VI.** క్రింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2 × 3 = 6)

1. వాన వరదకు మట్టి కొట్టుకు పోతే?
2. కర్చుకాకుండా కార్యమవుతుందా ఎక్కణ్ణయినా?
3. ఈ ఇంట్లో అంతా పెత్తనం చెలాయించే వారేనే
4. ఆసక్తంతా బస్తీమీదా – ఆశంతా ఆస్తిమీద
5. రొండు కోడెలను ఇజ్జర మజ్జర ఓటే బాత్తున్రు

**VII.** క్రింది వానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. (2 × 2 = 4)

1. చేటుకాలం దాపురించినపుడు మనస్సు ఎలా ప్రవర్తిస్తుంది?
2. ఆర్యుల విషయంలో విదురుడు చెప్పిన నీతులు ఏవి?
3. బెజ్జమహాదేవి లింగమూర్తికి ఎలా ఉగ్గులు పెట్టింది?

4. సురవరం ప్రతాపరెడ్డి రచనలను తెలుపండి.

5. హరిజనుల దీనస్థితిని వివరించండి.

**VIII.** క్రింది వానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. (2 × 2 = 4)

1. మానవులకు భాష వల్ల కలిగిన మేలు ఏమిటి?
2. భారతదేశ రాజకీయ సమైక్యతను రాయండి.
3. రామస్వామి చేసిన సంఘసంస్కరణ ఎట్టిది?
4. బీనాదాస్ గురించి తెలుపండి.
5. "తెలంగాణ భాష" అందం ఎట్లాంటిది?

**IX.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. సౌజన్యానికి నిధి ఎవరు?
2. తిక్కన ఎవరి ఆస్థానకవి?
3. పాల్కురికి సోమన ఏ శతాబ్దం వాడు?
4. భర్గుడు అనగా ఎవరు?
5. అభ్యంజనము అనగా ఏమిటి?
6. ఉదకము అనగా ఏమిటి?
7. గోలకొండ కవులు సంచికలోని కవులెందరు?
8. నిజాముభూమి ఎవరి పద్యం?
9. కవి నరజాతిని దేనితో పోల్చాడు?
10. బుద్ధుడు ఎక్కడికి చేరుకున్నాడు?

**X.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. భాష ఏ సంస్కృతికి వచోరూపం?
2. 'వాగ్భూషణమ్ భూషణమ్' ఎవరి రచన?
3. రామస్వామి యరవాడ జైలులో ఎవరిని కలిశాడు?
4. లక్నో రెసిడెన్సీపై దాడికి పాల్పడింది ఎవరు?
5. 'విప్లవమాత' ఎవరు?

Turn Over

6. నలిమెల భాస్కర్ జన్మస్థలం ఏది?

7. 'గుండీ' అనే పదం ఎట్లా వచ్చింది?

8. పుంటికూర అంటే ఏమిటి?

9. 'జయశ్రీ' అనే సుప్రసిద్ధ పత్రికను స్థాపించింది ఎవరు?

10. తెలుగు ఏ భాషా కుటుంబానికి చెందింది?

**XI.** క్రింది వానిలో **ఒక దానికి** లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. (1 × 6 = 6)

1. ఉత్పలమాల
2. శార్దూలం
3. కందం
4. ఆటవెలది

**XII.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. ఛందస్సు అనగానేమి?

2. ప్రాస అనగానేమి?

3. ఉత్పలమాలలో వచ్చే గణాలు ఏమిటి?

4. చంపకమాలలో ఎన్నవ అక్షరం యతిస్థానం?

5. మత్తేభ పద్యంలో యతిస్థానం ఎన్నవ అక్షరం?

6. కందపద్యంలో వచ్చే గణాలు ఏవి?

7. ఇంద్రగణాలు ఎన్ని?

8. సూర్యగణమునకు ఒక ఉదాహరణ వ్రాయండి.

9. ఉపజాతి పద్యాల ప్రత్యేక ఏమిటి?

10. సీస పద్యానికి అనుబంధంగా ఏ పద్యాలు రావాలి?

**XIII.** క్రింది వానిలో **ఒక దానికి** లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. (1 × 6 = 6)

1. వృత్యనుప్రాస
2. లాటానుప్రాస
3. ఉపమాలంకారం
4. రూపకాలంకారం

**XIV.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. అలంకారాలు ఎన్ని రకాలు?

2. అర్థాలంకారాలు అనగానేమి?

3. పాపసంహరుడు హరుడు - ఇందులోని అలంకారం ఏమిటి?

4. ఉపమానం అనగానేమి?

5. ఉపమా వాచకాలను తెలపండి.

6. ఉత్ప్రేక్ష అంటే అర్థం ఏమిటి?

7. ఊహ ప్రధానంగా ఉండే అలంకారం ఏది?

8. గోరంతను కొండంతలుగా చేసి చెప్పే అలంకారం ఏది?

9. సమర్థింపు అనిపించే అలంకారం ఏది?

10. కమలాక్షు నర్చించు కరములు కరములు - ఇది ఏ అలంకారం?

**XV.** ఈ క్రింది విషయాన్ని $1/3$ వంతు సంక్షిప్తీకరించండి. (1 × 6 = 6)

ప్రకృతి శక్తుల స్వాధీనం చేసుకుని సర్వమానవాళికి సౌఖ్యం చేకూర్చాలన్న మహత్వాకాంక్షతో శాస్త్రజ్ఞులు వైజ్ఞానికాన్వేషణకూ, సాంకేతిక శాస్త్రాభివృద్ధికి మానవుడు పూనుకున్నప్పుడు మానవుని జీవితం సుఖంకరమైనది. రసవంతమైనది. దారిద్ర్యాన్ని, దుఃఖాన్ని రూపుమాపాలని, వాటి మూలాన్ని తెలుసుకోవాలని మేధావులు తపశ్చర్యకు పూనుకున్నప్పుడు నూత్న ఆర్థిక రాజకీయ సిద్ధాంతాలు మానవాళికి మార్గదర్శక సూత్రాలై పరిఢవిల్లినవి. మానవుని సౌందర్య దర్శనాకాంక్ష అతన్ని గుహల నుంచి మహలులోనికి లాగి తెచ్చినట్లే, అతనిలోని స్వరం సంగీతమైంది. అతని అనుకరణ సామర్థ్యం నృత్యమైంది. అభినయమైంది. చిత్రలేఖనమైంది. సృష్టినే తన ప్రమాణాలకు అనుగుణంగా సంస్కరించాలనుకున్నాడు మానవుడు.

**XVI.** (అ) క్రింద పేర్కొన్న పదాల ఆధారంగా చేసుకుని సంభాషణను రాయండి. (5 మా.)

(ఆదాయపత్రం - దరఖాస్తు - జతపరుచు - తహశీల్దార్ - ఉపకారవేతనం)

(ఆ) క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు రాయండి. (5 × 1 = 5)

1. అవ్యయానికి ఒక ఉదాహరణ ఇవ్వండి?

2. 'శ్రీజ మంచి తెలివి గల పిల్ల' వాక్యంలోని విశేషణం ఏమిటి?

3. 'ఎప్పుడు' అన్నది ఏ భాషా భాగం ?

4. నామవాచకం అంటే ఏమటి?

5. 'రాము గ్రంథాలయానికి వెళ్ళాడు' వాక్యంలోని క్రియ ఏమిటి?